సికింద్రాబాద్ గడ్డపై తొలిసారి
గులాబీ జెండా ఎగరేస్తాం..

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్
- అడిక్‌మెట్ డివిజన్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి ఎన్నికల ప్రచారం

అడిక్‌మెట్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు

ముషీరాబాద్, మే 2: ఎంపీగా అవకాశం ఇస్తే ఐదేళ్లు అందుబాటులో లేకుండా పోయాడనే భావన బీజేపీ అభ్యర్థిపై ప్రజల్లో ఉంటే, ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి పరుగెత్తే అలవాటు కాంగ్రెస్ అభ్యర్థికి ఉందని బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజాభిమానంతో గెలిచిన ఐదు మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బలం, పటిష్ట క్యాడర్ ఉన్న బీఆర్ఎస్ సికింద్రాబాద్ గడ్డపై తొలిసారి గులాబీ జెండా ఎగరవేయబోతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో సికింద్రాబాద్ ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, భారీ మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టించబోతున్నామని అన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు, మూడవ స్థానం కోసం పోటీ పడుతున్నాయన్నారు. బీజేపీ ఎంపీగా గెలిచి కిషన్‌రెడ్డి అందుబాటులో లేకపోతే చాలా మంది ప్రజలు తన వద్దకు లేటర్‌లు, సిఫార్సుల కోసం వచ్చేవారని, మీ ఎంపీ లేడా ? అని అడిగితే అందుబాటులో లేడనే సమాధానం వచ్చేదని అన్నారు. ప్రజలు తమ మధ్య ఉండే నేతను ఎంపీగా

మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్

కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని చూసిన నగర ప్రజలు బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీ కట్టబెట్టబోతున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా వ్యవహరించిన తనకు పార్లమెంటు సభ్యునిగా అవకాశం ఇస్తే రాష్ట్ర సమస్యలపై గళమెత్తుతానని అన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి ప్రజలకు తెలుసునని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, రాజీవ్‌సాగర్, ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, సుధాకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అడిక్‌మెట్‌లో ఎన్నికల ప్రచారం..

అడిక్‌మెట్ డివిజన్‌లో ఎమ్మెల్యే ముఠా

కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న పద్మారావుగౌడ్

గోపాల్‌తో కలిసి పద్మారావుగౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, ముఠా జయసింహ, బి.శ్రీనివాస్‌రెడ్డి, కె.సురేందర్, మహ్మద్ ఖదీర్, బొట్టు శ్రీనివాస్, మాధవ్, శ్యామ్‌సుందర్, అనూరాధ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు..

మల్లేపల్లి డివిజన్‌లో ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు,నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

మెహిదీపట్నం మే 2 : కాంగ్రెస్ ప్రభుత్వం మోసకారి ప్రభుత్వం అని, ఆరు గ్యారంటీలని చెప్పి ఒక్క గ్యారంటీ అమలు చేయలేకపోయిందని బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు అన్నారు. మల్లేపల్లిలో ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు,నియోజకవర్గం ఇన్‌చాఛార్జి సీహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్‌లతో కలిసి పద్మారావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు,నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్, నాయకులు నాయకులు సంజయ్, బాసిత్, అబ్దుల్ కలీం, మమత శ్రీశైలంగౌడ్, అనంతరాములు గౌడ్, ప్రదీప్ కుమార్ అగర్వాల్, సాయి, వంశీ, మెట్టు నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని ప్రజలు తరిమికొట్టడం ఖాయం..

- బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్

కాచిగూడలో ప్రచారం చేస్తున్న దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

కాచిగూడ, మే 2: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హయాంలో అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కేంద్ర మంత్రిగా ఉండి అంబర్‌పేట అభివృద్ధికి ఒక్క నయాపైసా తీసుకురాలేదని, దీంతో నియోజకవర్గ ప్రజలు తరిమికొట్టే పరిస్థితుల్లో ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా లింగంపల్లి చౌరస్తా, చెప్పల్‌బజార్, మైనర్‌పట్టి, తదితర ప్రాంతాల్లో అట్టహాసంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మావతి డీపీరెడ్డి, బిల్డర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మజ్లిస్‌ను మట్టి కరిపించేందుకు అంతా ఏకం కావాలి

అబిడ్స్, మే 2 : నలభై ఏళ్లుగా పాతబస్తీలో ప్రాతినిధ్యం వహిస్తూ అభివృద్ధిని విస్మరించిన మజ్లిస్ పార్టీని మట్టి కరిపించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలత పిలుపునిచ్చారు. గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆమె కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాశ్ భీష్మ, మాజీ కార్పొరేటర్ వై కృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు ఠాకూర్ యమన్‌సింగ్ తదితర నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి

ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌలిగూడ చమాన్‌లో అభినవ్, వైష్ణవ్‌లతో యువకులు మాధవీలతను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల మనిషి..పద్మారావుగౌడ్‌ను గెలిపించండి

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- నల్లకుంట డివిజన్‌లో ఎన్నికల ప్రచారం



నల్లకుంట డివిజన్ నర్సింహబస్తీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, మే 2 : బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ ప్రజల మనిషి అని, ఆయన్ను గెలిపించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రజలను కోరారు. పద్మారావుగౌడ్ మద్దతుగా ఎమ్మెల్యే నల్లకుంట డివిజన్‌లోని నర్సింహ బస్తీ, టీఆర్టీకాలనీ తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పద్మారావుగౌడ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపిస్తుంటారని, ఆయన గెలిస్తే తెలంగాణ తరపున ఢిల్లీలో ప్రజల గొంతుక అవుతారన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాచిగూడ : పేదల కోసం గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. నింబోలిఅడ్డా ఏకే భవన్‌లో కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం డాక్టర్ ఓంప్రకాశ్‌యాదవ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. డివిజన్‌లోని బస్తీ, కాలనీలు తిరుగుతూ, కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేయాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, కె. సదానంద్, రవీందర్‌యాదవ్, బి. కృష్ణాగౌడ్, శ్రీశైలం, శాంతి, బబ్లూసింగ్, అంటోని, సతీశ్, శ్రీకాంత్ ముదిరాజ్, శేషు, ఎల్. రమేశ్, శ్రీకాంత్‌యాదవ్, నర్సింహ, బబ్బి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

బర్కత్‌పురా ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు దీపాల్ పభారీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో తెలంగాణ వ్యాప్తంగా అమలుచేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీష్మదేవ్, ఓంప్రకాశ్‌యాదవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, కె.సదానంద్, బి.కృష్ణాగౌడ్, శ్రీశైలం, శాంతి, బబ్లూసింగ్, తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం

అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు భీమాగౌని కృష్ణాగౌడ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా జమాల్‌బస్తీ, మోతిమార్కెట్ ప్రాంతాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, జ్ఞానేశ్వర్, శోభన్, ప్రభాకర్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన జడ్జిలకు సన్మానం..

జిల్లా జడ్జి సురేశ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

నాంపల్లి కోర్టులు, మే 2 : ఇటీవల బదిలీపై వెళ్లిన వారి స్థానాల్లో బాధ్యతలు చేపట్టిన జడ్జీలను నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి, జిల్లా జడ్జిగా బాధ్యతల్ని స్వీకరించిన సురేశ్‌తో పాటు ప్రిన్సిపల్ సీబీఐ జడ్జీ రఘురామ్‌లను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాల్ని అందించారు. అదేవిధంగా మైత్రేయి, అజేష్ కుమార్, టి.మాధవి, మహ్మద్ అబ్దుల్ జావీద్‌పాష, ఉదయ్‌భాస్కర్, జి. ప్రభాకర్, ఈ. భారతిలను అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. బార్ కౌన్సిల్ సభ్యులు జితేందర్‌రెడ్డి సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అధ్యక్షులు రాజ్యవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, సభ్యుల పర్యవేక్షణలో దిగ్విజయంగా ఈ కార్యక్రమం ముగిసింది.

'జిజ్ఞాస'లో విద్యార్థినులకు బహుమతులు

తెలుగు యూనివర్సిటీ, సుల్తాన్‌బజార్, మే 2 : కళాశాల విద్యా కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిజ్ఞాస విద్యార్థి పరిశోధనా ప్రాజెక్టు-2024లో బేగంపేట మహిళా కళాశాల విద్యార్థినులు కామర్స్ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించారు. రాజ్‌భవన్‌లోని సంస్కృతి హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం రూ.30వేల నగదు, ప్రశంసా పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, పర్యవేక్షకులు డాక్టర్ సరిత, విద్యార్థులు అందుకున్నారు.

అదేవిధంగా జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ 2023-24లో ఇందిరాప్రియదర్శినీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి బయోటెక్నాలజీ, పొలిటికల్ సైన్స్ విద్యార్థినులు ప్రథమ బహుమతి, గణితం, హిందీ సబ్జెక్టుల నుంచి ద్వితీయ బహుమతి, కామర్స్ విభాగం నుంచి తృతీయ బహుమతిని సాధించారు. విద్యార్థినులకు రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం బహుమతులు అందజేశారు.

ఏసీగార్డ్స్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

మెహిదీపట్నం,మే 2 : జీహెచ్ఎంసీ సర్కిల్-12 పరిధిలోని ఏసీగార్డ్స్‌లో గురువారం టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. డిప్యూటీ కమిషనర్ నాగేశ్వర్‌రావు ఆదేశాలతో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ కృష్ణమూర్తి పర్యవేక్షణలో సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్ రావు, చైన్‌మెన్ మోహన్ సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సుల్తాన్‌బజార్, మే 2 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్ఐ కె.భావన తెలిపిన ప్రకారం.. పురానాపూల్ భవాని లిక్కర్ మార్ట్ సమీపంలోని పుట్‌పాత్‌పై 40 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉందని 100 డయల్ నుంచి అందిన సమాచారం మేరకు కుల్సుంపురా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారు.

ఉద్యమకారుడు గురుచరణ్‌సింగ్ మృతి

గురుచరణ్‌సింగ్ (ఫైల్)

ముషీరాబాద్, మే 2: అడిక్‌మెట్ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత గురుచరణ్‌సింగ్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి కీలక అనుచరుడిగా కొనసాగారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు గురుచరణ్‌సింగ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హోటల్ నిర్వాహకులకు మూడు రోజుల జైలు

మెహిదీపట్నం, మే 4 : రాత్రి వేళలో హోటల్ నిర్వహిస్తున్న ఏడుగురికి గురువారం కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించిందని ఆసిఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మెహిదీపట్నం లోని మండీ టౌన్ హోటల్ నిర్వాహకుల అర్ధరాత్రి అనంతరం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో గురువారం తెల్లవారుజామున పోలీసులు హోటల్‌పై దాడి చేసి నిర్వాహకుడితో పాటు మరో ఆరుగురిని పట్టుకున్నారు. వీరిని కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి మూడు రోజుల జైలు శిక్ష విధించారని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

5న మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం

ఈనెల 5న కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మణ్ తెలిపారు. గురువారం రాత్రి కాచిగూడ మహాసభ కార్యాలయంలో వారు మాట్లాడారు. – కాచిగూడ, మే 2

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయని నియోజకవర్గం ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు వి. విక్టర్, ఎస్.విద్యాధర్ అన్నారు. ఎన్నికల ప్రక్రియను గా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. – అబిడ్స్, మే 2

ఎంఐఎం ప్రచారం

కార్వాన్ పరిధిలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలంటూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్పొరేటర్లు నసీరుద్దీన్, జాకీర్ బాక్రీ పాల్గొన్నారు. – మెహిదీపట్నం

మతతత్వ మజ్లిస్, బీజేపీలను ప్రజలు నమ్మరు..

- బీఆర్ఎస్ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

గోషామహల్ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్న గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్, మే 2 : మతతత్వ మజ్లిస్, బీజేపీలను ప్రజలు నమ్మరని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. నలభై సంవత్సరాలుగా పాతబస్తీలో ప్రాతినిధ్యం వహిస్తున్న మజ్లిస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. గురువారం గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని అబిడ్స్, మురళీదర్‌బాగ్, ఎంజే మార్కెట్, కట్టెల మండి తదితర ప్రాంతాలలో ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పది సంవత్సరాలు అధికారంలో ఉండి పాతబస్తీని ఎంతో అభివృద్ధి చేశారని వివరించారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. రాష్ట్రంలో 12 పార్లమెంట్ స్థానాలలో ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్‌వీ. మహేందర్‌కుమార్, పి. నరేందర్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, జైశంకర్, వినోద్‌యాదవ్, మేగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు బాలికలు అదృశ్యం

కాచిగూడ,మే 2 : కాచిగూడ పరిధిలో ఇద్దరు మైనర్లు అదృశ్యమయ్యారు. అడ్మిన్ ఎస్సై సుభాష్ తెలిపిన ప్రకారం.. లింగంపల్లికి చెందిన యాదయ్య కూమార్తె ప్రసన్న(17)తల్లిదండ్రులు ఊరికి వెళ్లడంతో బుధవారం మధ్యాహ్నం ఇంట్లోంచి వెళి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గురువారం రాత్రి కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మరో ఘటనలో.. అదేకాలనీకి చెందిన రాములు కూమార్తె శిరీష(15) తల్లిదండ్రులు ఊరికి వెళ్లడంతో బుధవారం మధ్యాహ్నం ఇంట్లోంచి వెళి తిరిగి రాలేదు. తండ్రి రాములు కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ రెండు కేసులు దర్యాప్తులో ఉన్నాయి.

హజ్ యాత్రికులు క్షేమంగా వెళ్లి రావాలి

సుల్తాన్‌బజార్, మే 2 : హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు తగిన జాగ్రత్తలు తీసుకొని విజయవంతంగా యాత్రను పూర్తి చేసుకొని తిరిగి రావాలని మాజీ ఎంఎల్‌సీ మహమ్మద్ సలీం అన్నారు. ఈ మేరకు నాంపల్లిలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో హజ్ యాత్రికుల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హజ్ కమిటీ సూచనలను పాటిస్తూ తగిన జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. హజ్ కమిటీ సహాయ కార్యదర్శి ఇర్ఫాన్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎన్నికల కోడ్ ఉన్నందున ఈ నెల 9న తొలి విమానం బయలుదేరుతుందని అన్నారు. ఒక పీసీ (20+20 కిలోల) బ్యాగ్, 7 కిలోల ఒక హ్యాండ్ బ్యాగ్ మాత్రమే అనుమతి లభిస్తుందని అన్నారు.

హజ్ యాత్రికుల అవగాహన క్యాంపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ సలీం

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ హర్షణీయం

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ అభినందనీయమని దక్షిణ, పశ్చిమ మండలం అదనపు డీసీపీ అష్వక్ అహ్మద్ అన్నారు. గురువారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన గోల్కొండ పోలీస్ సబ్ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్‌తో కలిసి పర్యవేక్షించారు. హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లియఖత్ హుస్సేన్, సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా పాల్గొన్నారు. – మెహిదీపట్నం

బీఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డులు ప్రదానం

రవీంద్రభారతి, మే 2: మేగాసిటీ నవకళావేదిక, మదర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ జి. శ్యామ్ ప్రసాద్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి పలువురు వైద్యులకు, సమాజ సేవకులకు అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మెగాసిటీ, మదర్ ఫౌండేషన్ చైర్మన్ జి. మల్లికార్జున్, దైవజ్ఞశర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీజేపీ చేసిన అభివృద్ధి శూన్యం

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాతినిధ్యం వహించి చేపట్టిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్‌గుప్తా, యాదగిరి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో జరిగిన ప్రచారంలో వారు పాల్గొన్నారు. దానం నాగేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. – అబిడ్స్, మే 2

కల్లు దుకాణాలపై దాడులు ఆపాలి

చిక్కడపల్లి, మే 2 : హైదరాబాద్‌లో కల్లు దుకాణాలపై అక్రమ దాడులు ఆపాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌడ సంఘం నేత బబ్బూరి భిక్షపతిగౌడ్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పోలీసులు గీత వృత్తిదారులు, కల్లుగీత సొసైటీలపైన దాడులు చేయడం దారుణమని, వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సదానందంగౌడ్, కృష్ణగౌడ